ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.02.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రవాస భారతీయు లు – మలేషియా, భారత్ దేశాల ప్రజలను కలిపే సజీవ వారధిగా ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం నిష్పక్షపాతంగా , సమతుల్యంగా ఉందని, ఇది మన రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

3. అమరావతి త్వరలోనే భారతదేశపు మొట్టమొదటి క్వాంటం వ్యాలీ గా అవతరించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

4. ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న జరిగిన టీ 20 ప్రపంచకప్ మూడో క్రికెట్ మ్యాచ్‌లో భారతజట్టు 29 పరుగుల తేడాతో అమెరికాను ఓడించింది.

**PM - MALAYSIA (EARLY)**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం మలేషియాలో ఉన్నారు. నిన్న రాత్రి కౌలాలంపూర్‌లోని మైన్స్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. సుమారు 15 వేల మంది

పాల్గొన్న ఈ కార్యక్రమంలో, భారత్ - మలేషియా ప్రజల మధ్య సంబంధాలను ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ప్రవాస భారతీయులు - ఇరు దేశాల ప్రజలను కలిపే సజీవ వారధిగా ఆయన అభివర్ణించారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో తనకున్న చిరకాల స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ, గత ఏడాది ఆసియాన్ సమ్మిట్‌కు రాలేకపోయాన ని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు మలేషియాను సందర్శించినట్లు మోదీ తెలిపారు. 2024లో భారత్-మలేషియా సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరుకున్నాయని , రెండు దేశాలు ఇప్పుడు ఒకరి విజయాలను ఒకరు జరుపుకుంటూ చేయి చేయి కలిపి నడుస్తున్నాయని చెప్పారు.

**బైట్ ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

మలేషియాలో 100కు పైగా భారతీయ ఐటీ కంపెనీలు వేలాది ఉద్యోగాలను సృష్టిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే మలేషియాలో భారత డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్ UPI ప్రారంభిస్తామని అన్నారు. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (OCI) కార్డు సదుపాయాన్ని ఆరో తరానికి కూడా విస్తరించారు. భారతదేశంలో చదువుకునే విద్యార్థుల కోసం 'తిరువళ్లువర్ స్కాలర్‌షిప్ ' ప్రవేశపెట్టనున్నారు. మలేషియాలో కొత్తగా భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేస్తామని, సంపన్న మలేషియా , అభివృద్ధి చెందిన భారత్ కోసం ప్రవాసులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

NSD

## VP- PM MALAYSIA

మలేషియాలోని కౌలాలంపూర్‌లో భారతీయ సమాజ ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం , ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక , సాంస్కృతిక బంధాలను చాటి చెబుతోందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. మలేషియాలోని భారతీయ ప్రవాసులు ఇరు దేశాల మధ్య కీలక పాత్ర పోషిస్తున్నారని , వారు ఒక 'సజీవ వారధి'లా ఉన్నారని సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. భారతీయ నాగరికత వారసత్వాన్ని పెంపొందించే దిశగా తిరువళ్లువర్ కేంద్రం ఏర్పాటుపై చేసిన ప్రకటనను ఉప రాష్ట్రపతి

స్వాగతించారు. ఇటువంటి కార్యక్రమాలు సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేస్తాయని , మన ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని రాధాకృష్ణన్ అన్నారు.

NSD

**GOYAL-INDIA US PC**

భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం నిష్పక్షపాతంగా , సమానత్వంతో, సమతుల్యంగా ఉందని, ఇది భారతీయ రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ ఒప్పదం వివరాలను వెల్లడిస్తూ మంత్రి... మన దేశంలో ఉత్పత్తి అవుతున్న మొక్కజొన్న , గోధుమలు, బియ్యం, చక్కెర, సోయాబీన్, పౌల్ట్రీ ఉత్పత్తుల సుంకా లకు మినహాయింపు ఇచ్చార ని, ఈ ఉత్పత్తులపై ఎటువంటి టారిఫ్ రాయితీలు ఉండవ ని తెలిపారు. గతంలో భారత ఎగుమతులపై ఉన్న 50 శాతం పరస్పర సుంకాన్ని ఈ ఒప్పందం ద్వారా 18 శాతానికి తగ్గించినట్లు మంత్రి తెలిపారు. అమెరికా మార్కెట్‌లో భారతీయ మసాలా దినుసులు , టీ, కాఫీ, జీడిపప్పు, నట్స్, అవకాడో, అరటి, మామిడి, కివీ, బొప్పాయి వంటి ఉత్పత్తులపై ఎటువంటి సుంకా లు ఉండవని తెలిపారు. ఈ ఒప్పందం ఎగుమతులను ప్రోత్సహించడమే కాకుండా , ఉపాధి కల్పనకు , వికసిత్ భారత్ 2047 దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి సహాయపడుతుందని అన్నారు.

బైట్ ... పియూష్ గోయల్

NSD

**JITENDRA SINGH-AMRAVATI**

అమరావతి త్వరలోనే భారతదేశపు మొట్టమొదటి క్వాంటం వ్యాలీ గా అవతరించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర మంత్రి నిన్న అమరావతిలో 'అమరావతి క్వాంటం వ్యాలీ ' ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా

నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటం మిషన్ సహా పలు మిషన్-మోడ్ కార్యక్రమాలను ప్రారంభించిందని తెలిపారు. దీనిలో భాగంగానే, అమరావతిని క్వాంటం పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

NSD

**SEYCHELLES PREZ-VISIT**

ఐదు రోజుల భారత పర్యటనలో భాగంగా సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ , ప్రథమ మహిళ వెరోనిక్ హెర్మినీతో కలిసి నిన్న ముంబై చేరుకున్నారు. సీషెల్స్ అధ్యక్షుడు – మన కేంద్ర ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్‌తో సమావేశమయ్యారు. అనంతరం భారతీయ పరిశ్రమల సమాఖ్య (CII) ఏర్పాటు చేసిన భారత్-సీషెల్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ మాట్లాడుతూ... గత 50 ఏళ్లలో భారత్-సీషెల్స్ సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని, సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని తమ దేశం ఆశిస్తోందన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు , సముద్ర అనుసంధానం ఆధారంగా నమ్మకమైన భాగస్వామ్యం ఉందని మంత్రి తెలిపారు. ఇది ప్రస్తుతం ఆరోగ్య సంరక్షణ, విద్య, సముద్ర భద్రత , విపత్తు నిర్వహణ రంగాలకు విస్తరించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీషెల్స్ విదేశీ వ్యవహారాల మంత్రి బారీ ఫోర్ , ఆర్థిక, వాణిజ్య శాఖ మంత్రి పియర్ లాపోర్టేతో పాటు ఇరు దేశాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

NSD

**ASHWINI VAISHNAW SEMICONDUCTOR**

సెమీకండక్టర్ తయారీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధిస్తోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. నిన్న బెంగళూరులో క్వాల్‌కామ్ సంస్థ తయారు చేసిన 2 నానో మీటర్ సెమీకండక్టర్ చిప్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కృత్రిమ మేధ, సెమీకండక్టర్

రంగాలలో మన దేశం తన ప్రతిభను ప్రపంచవ్యాప్తంగా చాటుతుందనే నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

BYTE … ASHWINI VAISHNAW

NSD

**INDIA vs US T20 CRICKET RESULT**

ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న జరిగిన టీ20 ప్రపంచకప్ మూడో క్రికెట్ మ్యాచ్‌లో భారతజట్టు 29 పరుగుల తేడాతో అమెరికాను ఓడించింది. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అమెరికా , నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 132 పరుగులు మాత్రమే చేయగలిగింది. అమెరికా ఆటగాళ్లలో శుభమ్ రంజనే , సంజయ్ కృష్ణమూర్తి చెరో 37 పరుగులతో అత్యధిక స్కోరర్లుగా నిలిచారు. భారత్ తరఫున మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు తీయగా, అర్ష దీప్ సింగ్ 2 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, టాస్ గెలిచిన అమెరికా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 49 బంతుల్లో 84 పరుగులతో నాటౌట్‌గా నిలిచి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

NSD

**SUDHIR MP-I 08.02.26**

**PM - MALAYSIA (EARLY)**

Prime Minister Narendra Modi is in Malaysia on a two day official tour. Last night, he addressed the Indian community at a diaspora event held at the Mines Exhibition and Convention Centre in Kuala Lumpur. Addressing a gathering of around 15,000 people, Mr Modi highlighted the deep personal and people-to-people ties between India and Malaysia, describing the Indian diaspora as a "living bridge" that connects the hearts of the two nations.

Recalling his longstanding friendship with Malaysian Prime Minister Anwar Ibrahim, Mr Modi said he had promised to visit Malaysia after missing last year's ASEAN summit, a commitment he has now fulfilled. Prime Minister Modi also said India and Malaysia elevated their relationship to a Comprehensive Strategic Partnership in 2024, adding that both countries now walk "hand in hand" and celebrate each other's success. He

said India’s growth also contributes to Malaysia’s and Asia’s progress. Emphasising economic cooperation, Mr Modi said over 100 Indian IT companies are operating in Malaysia, generating thousands of jobs, and announced that India’s digital payment platform UPI will be launched in Malaysia soon.

Announcing key diaspora-focused initiatives, Mr Modi said the Overseas Citizen of India (OCI) card facility has been extended up to the sixth generation, the Thiruvalluvar Scholarship will be introduced for students studying in India, and a new Indian consulate will be opened in Malaysia. Addressing the Indian community, he said whether born in Kuala Lumpur or Kolkata, India lives in their hearts, and praised the diaspora for contributing to the vision of a prosperous Malaysia and a developed India.

<><><>**CB/DURGESH/ KUALA LUMPUR/ MAIL/ 0200 HRS.**

**SUDHIR MP-I 08.02.26**

**VP- PM MALAYSIA**

Vice-President C. P. Radhakrishnan has said that the address delivered by the Prime Minister Narendra Modi to the Indian diaspora in Kuala Lumpur, Malaysia underscores the deep historical and cultural bonds between both nations. In a social media post, He said, Indian diaspora in Malaysia plays a vital role and is a living bridge between the two countries. Vice-President also highlighted the Prime Minister’s remarks celebrating Tamil heritage and welcomed the announcement on the establishment of a Thiruvalluvar Centre, reflecting a strong commitment to promoting India’s civilisational legacy. Mr Radhakrishnan added that such initiatives strengthen cultural ties and carry our rich heritage across the globe.

**<><>CB/AMAN 0531**

**SUDHIR MP-I 08.02.2026**

**GOYAL-INDIA US PC**

Commerce and Industry Minister Piyush Goyal said that the India-US interim trade agreement is fair, equitable and balanced, and ensures complete protection of farmers’ interests. He said agricultural and dairy products adequately produced in India, including maize, wheat, rice, sugar, soybean and poultry, have been kept outside tariff concessions. The Minister added that the agreement aims to promote exports, generate employment and advance India’s journey towards Viksit Bharat 2047.

Briefing the media on the India-US Joint Statement in New Delhi

yesterday, Mr Goyal said that the earlier 50 per cent reciprocal tariff has now been reduced to 18 per cent for Indian exports under the agreement. He pointed out that India now enjoys lower tariff rates compared to its neighbouring countries, including China, Pakistan, Bangladesh and Vietnam. Mr Goyal highlighted that the deal safeguards the agriculture and dairy sectors, while several agricultural products such as spices, tea, coffee, cashew nuts, chestnuts, avocado, banana, mango, kiwi and papaya will attract zero duty in the United States. He added that the trade agreement has been welcomed across all sectors of the country.

**BYTE – PIYUSH GOYAL**

The Commerce and Industry Minister said the government aims to raise India-US bilateral trade to 45 lakh crore rupees in the coming years. He said new opportunities have opened up for investors following the agreement and urged them to take advantage of them. He added that MSMEs, artisans, weavers and youth engaged in export-oriented sectors will be among the key beneficiaries.

**BYTE – PIYUSH GOYAL**

**CB/SAKLEN/BHANU/ROHAN/0622 HRS**

**ASHWINI VAISHNAW SEMICONDUCTOR**

Union minister Ashwini Vaishnaw has asserted that India is making major progress in the development of Semiconductor manufacturing ecosystem that can provide end to end solutions for other countries. He was addressing media persons after unveiling the 2 nanometer semiconductor chip manufactured by Qualcomm in Bengaluru yesterday. The minister expressed confidence that India will be able to globally offer its talent in the Artificial Intelligence and Semiconductor sector.

**GAURAV::RZ EP-I 07.02.26**

**JITENDRA SINGH-AMRAVATI**

Amaravati will soon emerge as India's first Quantum Valley, said Union Minister for Science & Technology, Earth Sciences Dr. Jitendra Singh. The Union Minister along with Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu today laid foundation stone for Amaravati Quantum Valley project in state's capital Amaravati. Addressing the gathering, the Union Minister said the Centre has launched several mission-mode initiatives, including the National Quantum Mission, to position India as a

global leader in advanced technologies. As part of this vision, Amaravati is being developed as a major hub for quantum research and innovation, he added.

<><><><>**ALLU MURALI/ VIJAYWADA/ MAIL/ 2014 HRS.**

**SUDHIR MP-I 08.02.26**

**SEYCHELLES PREZ-VISIT**

President of Seychelles Patrick Herminie, on a five-day visit to India, arrived in Mumbai yesterday along with First Lady Veronique Herminie. The Seychelles President met Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal and later attended the India-Seychelles Business Roundtable organised by the Confederation of Indian Industry (CII).

Addressing the meet, President Herminie said India-Seychelles relations have strengthened over the past 50 years and his country looks forward to expanding cooperation. He said Seychelles views India with great respect, noting its position as the world's fourth-largest economy.

Minister Sonowal said the two countries share a trusted partnership based on people-to-people ties and maritime links, which has expanded to include cooperation in healthcare, education, maritime security and disaster response. He said growing trade, Indian investments, direct Mumbai-Mahe connectivity and India's port-led development initiatives are creating new opportunities for economic and strategic cooperation.

Seychelles Foreign Affairs and Diaspora Minister Barry Faure and Finance, Economic Planning, Trade and Investment Minister Pierre Laporte were also present, along with business leaders from both sides.

**<><><><>CB/BHAVANA GOKHALE, DEVAPRIYO BHATTACHARJEE/ MUMBAI/ MAIL/0543 HRS.**

**SKS NP-II 07.02.2026**

**INDIA vs US T20 CRICKET RESULT**

In Men's cricket, India defeated United States by 29 runs in the third match of T20 World Cup at Wankhede Stadium, Mumbai tonight. Chasing a target of 162 runs set by India, United States could manage to score 132 for 8 in stipulated 20 overs. For USA, Shubham Ranjane and Sanjay Krishnamurthi were the highest scorers contributing 37 runs each. For India, Mohammed Siraj took 3 wickets while Arshdeep Singh scalped 2 wickets.

Earlier, United States won the toss and opted to bowl. Put into bat, India made 161 for 9 in stipulated 20 overs. Skipper Suryakumar Yadav was the top scorer with an unbeaten 84 runs off 49 balls. Tilak Varma scored 25 while Ishan Kishan scored 20 runs. For USA, Shadley van Schalkwyk scalped 4 wickets. Suryakumar Yadav was adjudged the Player of the Match. In the second match West Indies defeated Scotland by 35 runs at the Eden Gardens, Kolkata tonight.

Tomorrow, there are three fixtures. In the 4th match of the World Cup, New Zealand will take on Afghanistan at the MA Chidambaram Stadium, Chennai. The match will start at 11.00 am local time. In the 5th match, England will face Nepal at the Wankhede Stadium, Mumbai. The match is scheduled to begin at 03.00 local time. The 6th match will be played between Sri Lanka and Ireland at the R.Premadasa Stadium, Colombo. The match will start at 07.00 pm local time.

<>**NET/2304 HRS**